## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:59 | volume: 1 , Issue:59 | గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## భారత్‌తో సంబంధాలు చాలా ముఖ్యం



భారత్ అమెరికాకు చాలా ముఖ్యమైనదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. న్యూయార్క్ ప్యాలెస్‌లో 80వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కలిసిన రూబియో పైవిధంగా వ్యాఖ్యానించారు. వాణిజ్యం, రక్షణ శక్తితో సహా అనేక ద్వైపాక్షిక అంశాలపై చర్చించినట్టు ఆయన తెలిపారు. ఓవైపు భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ఇరువురి విదేశాంగ మంత్రుల భేటీ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. దాదాపు గంట సేపు జరిగిన ఈ సమావేశం వాణిజ్యం, రక్షణ, ఇంధనం, ఔషధాలు వంటి ఖనిజాలు, ద్వైపాక్షిక అంశాలపై కీలక చర్చలు జరిపామని రూబియో తెలిపారు. ఈ సందర్భంగా యూఎన్‌జీఏలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యానని మార్కో రూబియో ఎక్స్‌లో పోస్టు చేశారు. భారత్‌తో సంబంధాలు యూఎస్‌కు కీలకమని రూబియో పేర్కొన్నారని ఆ దేశ విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిసింది. క్వాడ్‌తో సహా ఇండో–పసిఫిక్ ప్రాంతాలను ప్రోత్సహించేందుకు అమెరికా– భారత్ కలిసి పనిచేసేందుకు రూబియో, జైశంకర్‌లు అంగీకరించారని పేర్కొంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో భేటీ కావడం తనకు చాలా ఆనందంగా ఉందంటూ జైశంకర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా అనేక అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై తమ మధ్య సంభాషణలు జరిగినట్టు తెలిపారు. ప్రాధాన్య రంగాల్లో పురోగతి సాధించేందుకు నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని తాము నిర్ణయించుకున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా 2025 అక్టోబర్–నవంబర్ నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశను ముగించాలని రెండు దేశాలు అభిప్రాయపడ్డాయి. ఈ ఒప్పందం 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రస్తుత యూఎస్ 191 బిలియన్ల నుంచి యూఎస్ 500 బిలియన్లకు రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కాగా మర్కో రూబియో, జైశంకర్ చివరిసారిగా జులైలో వాషింగ్టన్ డీసీలో జరిగిన క్వాడ్ సదస్సులో పాల్గొన్నారు. విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఇరుదేశాల మంత్రులు ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

## 70 మంది మావోయిస్టులు లొంగుబాటు




ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతేవాడలో లో 71 మంది మావోయిస్టులు లొంగిపోయారు జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ముందు వాళ్లు లొంగిపోయారు. ఎస్పీ ముందు లొంగిపోయిన మావోయిస్టులలో 50మంది పురుషులు, 21 మంది మహిళలు ఉన్నారు..వీరిలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని స్థానిక అధికారులు తెలిపారు.. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే తమ ఉద్దేశమని.. జనజీవన స్రవంతిలో కలిసే వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టుల వైపు భారీగా నష్టం వాటిల్లుతోంది. దీంతో పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఇదిలాఉంటే.. ఇటీవల నారాయణ్‌పూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు హతమయ్యారు. కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా, కట్టా రామచంద్రా రెడ్డి అలియాస్ వికల్ప్ ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. ఈ క్రమంలోనే.. చాలా మంది మావోయిస్టులు లొంగిపోవడం సంచలనంగా మారింది. కాగా.. వరుస ఎన్కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై సంచలన ట్వీట్ చేశారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా. అగ్రనాయకులను ఏరివేశామని.. మిగతా వాళ్లని కూడా అంతం చేస్తామని ప్రకటించారు.

## రేవంత్ సర్కార్ అదిరిపోయే నిర్ణయం



ఉద్యోగులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తోంది. దేశంలోనే అత్యుత్తమ ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలను ఉద్యోగులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల నుంచి రూ. 1.50 కోట్ల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించే అంశంపై రాష్ట్ర ఆర్థిక శాఖ వివిధ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. ఈ వినూత్న పథకానికి సింగరేణి సంస్థే ప్రేరణ అని చెప్పొచ్చు. సింగరేణిలో ఉద్యోగులు, కార్మికులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి రూ. 1 కోటి బీమా లభిస్తుంది. ఈ పథకం స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రభుత్వం కూడా రాష్ట్ర ఉద్యోగులకు మరింత మెరుగైన బీమా సదుపాయాలను కల్పించేందుకు సిద్ధమవుతోంది. సింగరేణి స్ఫూర్తితోనే కేంద్ర బొగ్గు శాఖ కూడా కోల్ ఇండియాలో ఇలాంటి పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎస్‌బీఐలో శాలరీ అకౌంట్ ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమాద మరణం సంభవిస్తే రూ. 1 కోటి బీమా లభిస్తుంది. విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 1.60 కోట్లు, రూపే డెబిట్ కార్డు ఉంటే అదనంగా మరో రూ. 1 కోటి చెల్లిస్తారు. అలాగే శాశ్వత వైకల్యానికి రూ. 1 కోటి, సహజ మరణానికి రూ. 10 లక్షల బీమా అందుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే మెరుగైన ప్రయోజనాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. కొన్ని బ్యాంకులు ఇప్పటికే అనేక రాయితీలు ఇచ్చేందుకు అంగీకరించాయని.. ఇంకా ఎక్కువ బీమా కల్పించేందుకు చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ పథకం అమలైతే తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఒక పెద్ద ఆర్థిక భరోసా దక్కనుంది. ప్రమాద బీమాతో పాటు గరిష్ఠంగా రూ. 30 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించేందుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనికోసం ఉద్యోగులు నెలకు సుమారు రూ. 2,495 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకంలో సంవత్సరానికి ఒకసారి ఉచిత ఆరోగ్య పరీక్షల సదుపాయం కూడా ఉంటుంది. ఈ పథకం అమలులోకి వస్తే దేశంలోనే అత్యుత్తమ ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులుగా తెలంగాణ ఉద్యోగులు నిలుస్తారు.

## పాలస్తీనా అనుకూల ప్రదర్శనలతో మార్మోగిన ఇటలీ



ఇటలీలోని పలు నగరాలు సోమవారం పాలస్తీనా అనుకూల ప్రదర్శనలతో మార్మోగిపోయాయి. పాలస్తీనా దేశాన్ని గుర్తించేందుకు ప్రధాని జియార్జియా మెలోనీ నిరాకరించడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది మంది ప్రజలు రోడ్లపై కదం తొక్కుతూ తమను అడ్డుకున్న పోలీసులతో ఘర్షణకు దిగారు. రహదారులు, ఓడరేవులను దిగ్బంధించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని నిరసిస్తూ 'ప్రతి దానినీ అడ్డుకోండి' అంటూ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె జరిగింది. మిలన్ నగరంలో నల్ల దుస్తులు ధరించిన ప్రదర్శకులు పాలస్తీనా పతాకాలు చేతపట్టుకొని సెంట్రల్ స్టేషన్‌లో ప్రవేశించారు. కిటికీ అద్దాన్ని ధ్వంసం చేశారు. పోలీసులపై కుర్చీలు విసిరారు. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. మిలన్ స్టేషన్ వద్ద జరిగిన ఘర్షణలో 60 మంది పోలీస్ అధికారులు గాయపడ్డారని, పది మందిని అరెస్ట్ చేశారని ప్రభుత్వ మీడియా తెలిపింది. పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ కార్మికులు ఓడరేవుల్లో కార్యకలాపాలను అడ్డుకున్నారు. గాజాపై ప్రధాని మెలోనీ అనుసరిస్తున్న వైఖరిని ఆయన రాజకీయ ప్రత్యర్థులు తీవ్రంగా నిరసించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న హింస సిగ్గుచేటు అని మండి పడ్డారు. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఐక్యరాజ్య సమితి సమావేశంలో పాలస్తీనా దేశానికి అనుకూలంగా ఇటలీ ఓటు వేసింది. అయితే ప్రధాని మెలోనీ మాత్రం పాలస్తీనాను గుర్తించడానికి నిరాకరిస్తు న్నారు. కాగా వెనిస్ ఓడరేవులో కూడా ప్రదర్శకులను అడ్డుకోవడానికి పోలీసులు నీటఫిరంగులను ఉపయోగిం చారు. జెనోవా, లివోర్నో, త్రిస్టే నగరాల్లోని ఓడరేవుల్లో కార్మికులు నిరసన ప్రదర్శనలు జరిపారు. గాజాలో హమాస్‌కు వ్యతిరేకంగా జరుపుతున్న యుద్ధంలో ఉపయో గించడానికి తమ ఓడరేవుల ద్వారా ఆయుధాలు, ఇతర సరఫరాలు రవాణా అవుతుండడంపై మండిపడిన కార్మికు లు వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. బోలోగ్నాలో ప్రదర్శకులు హైవేని దిగ్బంధించారు. వాహనాలను అడ్డుకొని పోలీసులతో ఘర్షణకు దిగారు. దీంతో పోలీసులు నీటి ఫిరంగులను ప్రయోగించారు.

## సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నా



సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి ముందుకు సాగుదామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదామని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని ముందుకు వచ్చిన రంగారెడ్డి జిల్లావాసులను ఆమె సాదరంగా ఆహ్వానించారు. జాగృతిలో ఇదివరకే ఉన్న నాయకత్వంతో పాటు, కొత్తగా చేరుతున్న వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంతో సహా నగరంలోని హైడ్రా బాధితులైన పేదల తరఫున తాము పోరాడుతామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

## కోల్‌కతాలో కుంభవృష్టి- 10 మంది మృతి



కొల్‌కతా : పశ్చిమబెంగాల్ రాజధాని కొల్‌కతాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి నగరం అంతటా రోడ్లు, నివాస సముదాయాలు జలమయమయ్యాయి. దీంతో మంగళవారం నగరం అంతటా ట్రాఫిక్, ప్రజా రవాణా, రోజువారీ జీవితం స్తంభించిపోయింది. మరోవైపు భారీ వర్షాల కారణంగా 10 మంది మరణించారు. వీరంతా విద్యుత్‌షాక్‌తో మరణించడం మరింత విషాదం. అలాగే, నగరంలో 24 గంటల కంటే తక్కువ సమయంలో 251.4 మీమీ వర్షపాతం నమోదయింది. 1986 తరువాత (259.5 మీ.మీ) ఇదే అత్యధిక వర్షపాతం. గత 137 ఏళ్లలో ఇది ఆరో అత్యధిక వర్షపాతం. నగరంలోని దక్షిణ, తూర్పు ప్రాంతాలలో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని, గరియా కామదహరిలో కొన్ని గంటల్లోనే 332 మీ.మీ వర్షపాతం, జోధ్‌పూర్ పార్క్‌లో 285 మీ.మీ వర్షపాతం నమోదైందని కొల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ (కెఎంసి) తెలిపింది. అలాగే, కాలిఘాట్‌లో 280 మీ.మీ, టాప్సియాలో 275 మీ.మీ, బల్లిగంజ్‌లో 264 మీ.మీ, ఉత్తర కోల్‌కతాలోని తంతానియాలో 195 మీ.మీ వర్షపాతం నమోదైందని తెలిపింది. ఈ నెల 26 నుంచి దసరా సెలవులను ఇప్పటికే ప్రకటించారు. రైల్వే ట్రాక్‌లు పూర్తిగా నీటితో నిండిపోవడంతో మెట్రో సర్వీస్‌తో పాటు, హౌరా, కొల్‌కతా టెర్మినల్ స్టేషన్లకు రైలు సేవలను నిలిపివేశారు. విమాన ప్రయాణం కూడా తీవ్రంగా ప్రభావితమైంది. కనీసం 30 విమానాలు రద్దు చేశారు. మరో 31 విమానాలు ఆలస్యంగా నడిచాయి. కాగా, సోమవారం ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 25 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమం విజయవంతం




**వేములవాడ సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి)**

జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం ఆధ్వర్యంలో మాసోత్సవాలు వేములవాడ ఐసిపిఎస్ సిడిపిఓ సౌందర్య రోజా స్రవంతి రమణ వేములవాడ అర్బన్ సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈరోజు ప్రణాళికలో భాగంగా ముర్రుపాల ప్రాముఖ్యత గురించి గర్భవతులకు బాలింతలకు తెలియజేయడం జరిగింది మరియు పౌష్టికాహారం గురించి వివరిస్తూ ఆకుకూరలు పాలు పనులు గర్భవతులు మరియు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు అలాగే గర్భిణి రేగురి కళ్యాణి కి శ్రీమంతం మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసనం ఉత్సవం నిర్వహించడం జరిగిందిఅలాగే బాల్య వివాహాలు పిల్లలపై మహిళలపై జరిగే దాడుల గురించి 1098 గురించి ఐసిపిఎస్ కోఆర్డినేటర్ స్రవంతి వివరించారు ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యూ లక్ష్మీరాజం రోజా సూపర్వైజర్ అంజమ్మ ఐసీపీఎస్ కోఆర్డినేటర్ స్రవంతి రమణ మరియు అంగన్వాడి టీచర్ శోభారాణి ఆయా విజయ గర్భవతులు బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## వ్యాపారానికి అనుకూల ప్రాంతం గజ్వేల్ ఎన్ సీ రాజమౌళి



**గజ్వేల్ సెప్టెంబర్ 24 మన వార్త ప్రతినిధి**

వ్యాపారానికి అనుకూల ప్రాంతం గజ్వేల్ అని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు, బుధవారం గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం పక్కన ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్ గ్రామానికి చెందిన బిక్షపతి నూతనంగా ఏర్పాటు చేసిన వంశీ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని వ్యాపారానికి అనుకూల ప్రాంతంగా మారిందని, యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని వంశీ టిఫిన్ సెంటర్ వినియోగదారుల మన్నన పొందే విధంగా నాణ్యమైన వస్తువులతో రుచికరమైన టిఫిన్స్ అందజేసి మంచి గుర్తింపు పొందాలని కోరుకుంటూ టిఫిన్ సెంటర్ యాజమాన్యాన్ని అభినందించారు, ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,మనం ఫౌండేషన్ మాజీ చైర్మన్ ఉత్తునూరి సంపత్,వంశీ టిఫిన్ సెంటర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.


## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన జహంగీర్ గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 24 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం గురువన్న పేట గ్రామానికి చెందినీ బండారి కనకయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బుడిగే జహంగీర్ బుదవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి



**మునగాల సెప్టెంబర్ 24(మన వార్త ప్రతినిధి)**

మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిఎంహెచ్వో చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులను పరిశీలించారు.అనంతరం మందుల గదిని తనిఖీ చేసి, సరిపడగా మందులు ఉన్నాయా లేవా అని ఆరా తీశారు.ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యఅధికారి రవీందర్ ను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు చేయించాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామాలలో దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రసవాలు 100 శాతం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జరిగే విధంగా గర్భిణీలకు సలహాలు సూచనలు ఏఎన్ఎంలు అందించాలని,ప్రభుత్వం ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే అన్ని రకాల సదుపాయాలను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని వారు తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వైద్య ఆరోగ్య శాఖ లో అమలవుతున్న కార్యక్రమాలు అమలులో నిర్లక్ష్యం చేయొద్దన్నారు.

## ఊరికి వెళుతున్నారా జాగ్రత్త...



**మునగాల సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి)**

దసరా పండగ సందర్భంగా ఊరికి వెళ్లేవారు తమ విలువైన బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్లలో లేదా సురక్షితమైన ప్రదేశాలు భద్రపరుచుకోవాలని, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. బీరువా తాళం చెవులను ఇంట్లో ఎక్కడ కనిపించేలా పెట్టవద్దని, వాహనాల తాళాలను కూడా వెంట తీసుకెళ్లాలని తెలిపారు. ఇంటి ముందు తలుపులకు, సెంటర్ లాక్ వేసి, బయట పొలం పెట్టకూడదని, నాసిరకం తాళాలకు బదులు నాణ్యమైన తాళాలు వాడాలని సూచించారు.

## జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి...



**–సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె. రుద్రకుమార్ అల్లి దేవేందర్..**

**మొయినాబాద్ సెప్టెంబర్ 24:**మన వార్త ప్రతినిది తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపల్ ఏర్పడి దాదాపు 9 నెలలు గడుస్తున్న కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లో మొయినాబాద్ మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు మున్సిపల్ చట్టాల ప్రకారం వేతనాలు, యూనిఫార్మ్, గుర్తింపు కార్డులు తదితర బెనిఫిట్స్ అన్ని కల్పించాలని లేనిపక్షంలో విధులు బహిష్కరించి నిరవధికంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, సిఐటియు ట్రాన్స్పోర్ట్ యూనియన్ అజీజ్ నగర్ అధ్యక్షులు డప్పు మహేందర్, సిఐటియు నాయకులు మేకల అశోక్ నాగేష్ గౌడ్, మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం సుధాకర్ సురేష్ కొమ్ము కృష్ణ,జగన్, ఏసు,నరసింహ,వెంకటేష్, ప్రమీల,కృష్ణవేణి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు..


## చందుపట్ల పిఎసిఎస్ సంఘం చైర్మన్ మందడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి...



**–మరో ఆరుగురికి పిఐసి కమిటీ సభ్యులుగా నియామకం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** తేదీ 24 సెప్టెంబర్ 2025 బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చందుపట్ల పిఎసిఎస్ సంఘంలో డబ్ల్యూ పి నెంబర్: 28533 ఆఫ్ 2025 బుధవారం రోజున హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఏడుగురు సభ్యులకు మాత్రమే పిఐసి కమిటీగా నియామకం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా నేడు భువనగిరి మండలం చందుపట్ల పిఎసిఎస్ సంఘం చైర్మన్ మందడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డిని చైర్మన్ గా ఎన్నుకోగా , సంఘం మరో ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది అందులో ఉన్న సుబ్బురు మహేందర్ , అంగడి బాలమ్మ , గంధమల్ల వెంకటేశ్వర్లు , నల్ల లక్ష్మీ , పెద్దింటి మల్లారెడ్డి , మరియు భువనగిరి సావిత్రమ్మలు ఛార్జ్ తీసుకోవడం జరిగింది.

## పర్ణశాల రామాలయంలో సంతానలక్ష్మిగా దర్శనమిస్తున్న అమ్మవారు



**భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, సెప్టెంబర్ 24. మన వార్త ప్రతినిధి( టి ఎస్ ఎన్ సుబ్రహ్మణ్యం)**

శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం, భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల రామాలయంలో శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజున సంతాన లక్ష్మిగా భక్తులకు దర్శనము ఇస్తున్నారు. జగత్తు అంతటికీ సంతాన లక్ష్మీ అమ్మవారిని మాతృ స్వరూపంగా నారాయణుడు జనక స్వరూపం గాను పూజిస్తారు. శ్రీమహాలక్ష్మి యొక్క అష్టలక్ష్ములలో సంతాన లక్ష్మి సుప్రసిద్ధి చెందిన రూపం. కుటుంబ సౌభాగ్యం, పుత్రపౌత్రాదీ సంరక్షణ, ఆస్తి ఆరోగ్యాల పరిరక్షణ, వంశవృద్ధి ప్రసాదం కలిగించేదిగా ఈ రూపాన్ని భక్తులు సనాతనకాలం నుంచే ఆరాధిస్తున్నారు. సంతాన లక్ష్మి ఆరాధన ఆశీర్వాద ఫలితాలు నవరాత్రులలో రోజు సంతాన లక్ష్మి ప్రత్యేకారాధన మరియు పూజావిధానములు నిర్వహిస్తారు. పండితుల వివరాల ప్రకారం సంతాన లక్ష్మిని ఆరాధించే దంపతులకు సౌఖ్యం, సంతతి సంవృద్ధి, సుదీర్ఘ ఆయుష్షు కలిగే అవకాశం దక్కుతుందని విశ్వాసం. విశ్వాసం చెబుతుంది. ఆలయ అర్చకులు, పండితులు లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పారాయణం చేస్తారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ ఎమ్ అనిల్ కుమార్, కోటి విష్ణువర్ధనాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నలతీగల నరసింహచార్యులు విష్ణువర్ధనాచార్యులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


## నిబంధనలు పాటించని మేధా 'మోంటెస్సోరి' పాఠశాల...




**మొయినాబాద్ సెప్టెంబర్ 24:మన వార్త ప్రతినిధి**

మొయినాబాద్ మండల కేంద్రంలోని మేధా మాంటిస్సోరి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించిన విద్యార్థులకు క్లాసులు బోధిస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలి అని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ అధికారులని డిమాండ్ చేసారు. లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ ,విఘ్నేశ్ , నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు అనుగ్రహం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 24, మన వార్త ప్రతినిధి( టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం)**

భద్రాచలం బస్సు స్టాండ్ దగ్గరలో వేంచేసియున్న శ్రీకనకదుర్గ దేవాలయములో దసర మహోత్సవాలలో భాగంగా ఈ రోజు అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవి రూపంలో దర్శనమిస్తున్నారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణతో భక్తులు ఆనందభరితులయ్యారు. అన్నపూర్ణ రూపంలో దర్శనమిచ్చారు. ఆధ్యాత్మిక సందేశాన్ని గుర్తుచేస్తూ అమ్మవారు భక్తులకు ఆశీస్సులు ప్రసాదించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ రోజు అలంకారాన్ని దర్శించుకోవడానికి తరలివచ్చి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దసరా ఉత్సవాల్లో ప్రతి రోజూ అమ్మవారు వేరువేరు శక్తిరూపాల్లో దర్శనమిస్తూ ప్రజల్లో విశేష భక్తి, ఉత్సాహాన్ని కలిగిస్తున్నారు. ఈ రోజు అన్నపూర్ణ అలంకారం భక్తుల హృదయాలను ఆకట్టుకుంది.

## గ్రామ వాటర్ ప్లాంట్ మిగులు నిధులతో కొనుగోలు చేసినవైకుంఠ రథం



**సెప్టెంబర్ 24, మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా కోహెడ గ్రామ వైకుంఠ రథం బుధవారం ప్రారంభం అయింది.2019-24 గ్రామ పాలకవర్గం పదవీకాలం ముగియగానే గ్రామ అల్ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు వివిధ కుల సంఘాల ప్రతినిధులకు వాటర్ ప్లాంట్ లెక్కలు చెప్పి మిగులు నిధులు చూపెట్టటడంతో అట్టి నిధులను వాటర్ ప్లాంట్ కు, కూలింగ్ డబ్బాలకు, వైకుంఠ రథం తీసుకోవాలని నిర్ణయించిన మేరకు,వైకుంఠ రథం తేవడం జరిగింది గ్రామ పంచాయతీకి చెప్పి అవసరం ఉన్నవారు ట్రాక్టర్ తెచ్చుకొని తీసుకెల్లి క్లిన్ చేసి మళ్ళీ ఎక్కడ ఉందో అక్కడే పెట్టాలని కోరుతూ,బుధవారం గ్రామంలో మాటేటి సంపత్ (40) దివ్యంగుడు మరణించడంతో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు వేముల రమేష్,వారి పాలకవర్గం సభ్యుల విజ్ఞప్తి మేరకు అంతిమ యాత్రకు వైకుంఠ రథం తాజామాజి పాలకవర్గం ఇచ్చి మొదటి అంతిమయాత్ర వైకుంఠహారథంలో సాగింది.

# అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే..




**వేములవాడ సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడో రోజు బుధవారం శ్రీ రాజరాజేశ్వరి దేవీ చంద్రఘంటా అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజా కార్యక్రమాలు చేసినట్లు అర్చకులు తెలిపారు. ఈ నవరాత్రులు అమ్మవారిని పూజించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

**వేములవాడ సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ



సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ.. మైనర్లకు బైక్లు ఇస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, వాహనదారులు వాహనాలకు సంబంధించి అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. పత్రాలులేని వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చున్నారు.

# దుర్గామాత ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**కొడిమ్యాల: సెప్టెంబర్ 24 మన వార్త ప్రతినిధి**
కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు పూడూరు,అప్పారావుపేట గ్రామాల్లోని దుర్గామాత మండపాలను బుధవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ దర్శించుకుని ఆ అమ్మ దయ చొప్పదండి నియోజకవర్గం ప్రజల అందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు పునుగోటి కృష్ణారావు,పులి వెంకటేష్ గౌడ్,మొగిలిపాలెం రమేష్,రోడ్డ శరత్,చింతపంంటి ఆదయ్య,కొత్తూరి స్వామి,బల్కం మల్లేశం యాదవ్, ఏగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం, ఒల్లాల లింగాగౌడ్,బైరి వెంకటి, చట్ పల్లి హరేందర్,పర్లపల్లి ఆనందం, రామంచ లక్ష్మణ్,గాదె స్రవంతి, బొజ్జ పవన్, నీలగిరి విద్యాసాగర్ రావు, గడ్డమీది రమేష్ గౌడ్ నిర్వాహకులు ఒల్లాల జలంధర్ గౌడ్, బైరి కార్తీక్, చెన్న నరేందర్, మల్లేశం, భవాని అమ్మవారి భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలోహాపాల్గొన్నారు.లి

# అమ్మవారికి భక్తి శ్రద్ధలతో భక్తుల పూజలు...



**మొయినాబాద్ సెప్టెంబర్ 24:మన వార్త ప్రతినిధి**
మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామం లో హనుమాన్ దేవాలయం లో ప్రతిష్టించిన అమ్మవారు మూడవ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలోభక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాతలు అన్నప్రసాద వితరణ చేసారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న చెరువుల కబ్జా లపై సమీక్ష..

**-ఎన్ని చెరువులు ఉన్నాయి..అన్ని చెరువులకి బఫర్ జోన్లు ఉన్నాయా...**
**-ఏమైనా కబ్జాకి గుర్యయ్యాయ ఆరా తీసిన జిల్లా కలెక్టర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లాలో హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న చెరువులు కబ్జా లపై బుధవారం సమీక్ష సమావేశం



నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎ ా న ు వ ు ం త రావు. హెచ్ఎండిఏ పరిధిలో ఎన్ని చెరువులు ఉన్నాయని , అన్ని చెరువులకి బఫర్ జోన్లు ఉన్నాయా , చెరువులు ఏమైనా కబ్జా కి గుర్యయ్యాయ అని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. అన్ని చెరువులు ఒకసారి సర్వే చేసి బఫర్ జోన్ లో ప్లేస్ కబ్జా చేసి ఏమైనా కట్టడాలు చేశారా వాటిని గుర్తించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకి జిల్లాలో కొన్ని చెరువులు నిండి బఫర్ జోన్ లు కట్టడాలు కట్టడంతో ఇండ్లల్లోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అలాంటి వాటిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. హెచ్ఎండిఏ పరిధిలో చిన్న చిన్న కుంటలు కబ్జా చేసి లేఅవుట్ల చేస్తున్నారని అలాంటి వాటిని మళ్లీ పరిశీలించి చర్యలు తీసుకోవాలి సంబంధిత అధికారులను కోరారు. ఈ సీజన్ లో అన్ని చెరువులు , కుంటలు నిండుగా ఉన్నాయని కాబట్టి ఒకసారి ఎఫ్టీఎల్ పరిధిలో సర్వే చేపట్టి కబ్జా గురైన వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో గ్రీన్ భద్రాద్రి పచ్చదన కార్యక్రమం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 24, మన వార్త ప్రతినిధి( టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం)**
**- గ్రీన్ భద్రాద్రి సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని తహసిల్దార్ ఆకాంక్ష...**
భవిష్యత్ తరాల మనుగడకు, పర్యావరణ సమతుల్యత కాపాడటానికి మొక్కలు నాటడమే మేలని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక యం.ఆర్.ఓ కార్యాలయం వద్ద గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, గత 14 ఏళ్లుగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు భద్రాచలంలో మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో వీరి సేవలు భద్రాచలం మాత్రమే కాకుండా రాష్ట్రం అంతటా విస్తరించాలని సూచించారు. గ్రీన్ భద్రాద్రి తరపున చేపట్టబడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, కోఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, డా. శివరామకృష్ణ ప్రసాద్, బిర్రు సుధాకర్, రామరాజు, ఆర్.ఐ. నరసింహరావు, సీతామహాలక్ష్మి, యం.ఆర్.ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన ప్రభుత్వానికి లేదు....




**-మెదక్ ఎంపీ రఘునందన్ రావు...**
**రామాయంపేట సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి)**
46 ఉన్న బీసీలకు 42 శాతం కోసం ఎందుకు మాట్లాడుతున్నారని కాంగ్రెస్కు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 46 రిజర్వేషన్ కల్పించాలని, పండగ అంటే ముందే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే గ్రామాల అభివృద్ధి చెందేవని ఎన్నికల నిర్వహించాలని ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు, నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా సేవాపక్షంలో భాగంగా రామాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రారంభించారు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు, నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, జీఎస్టీ తగ్గించడంతో పలు వ్యాపారస్తులతో అటు కొనుగోలుదారులతో జిఎస్టి పై మాట్లాడి అవగాహన కల్పించారు, పేదోడు సైతం సంతోషపెడ విధంగా జిఎస్టి తగ్గించడం జరిగిందని ఆయన సూచించారు, ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు సేవా పక్షంలో భాగంగా పేదవారికి సేవ చేయాలని ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు, కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని వారన్నారు, 46% ఉన్న బీసీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 42 మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీ రిజర్వేషన్ కల్పిస్తే 46 బీసీలకు స్థానాలు కేటాయించాలని వారు తెలిపారు, గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని జాతీయ రహదారులన్నీ నాణ్యంగా నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వేసే రోడ్లన్నీ పూర్తిగా గుంతల మయంగా మారాయని ఏ గ్రామంలో కూడా రోడ్లు సరిగా లేవని నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తున్నారని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు,శంకర్ గౌడ్, సుధాకర్ రెడ్డి,అవినాష్ రెడ్డి, దయానంద రెడ్డి, వెలుముల సిద్ధిరాములు, బాలరాజ్, మల్లారెడ్డి, రాజు, చంద్రశేఖర్, మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ, బిజెపి నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులుహాపాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొంగులేటి శ్రీ నివాస రెడ్డి శంకుస్థాపనలు



**ఖమ్మం జిల్లా పాలేరు నియోజవర్గం మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ 24:**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెంలో రూ.15 కోట్ల వ్యయంతో 9,700 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇది రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభమవుతున్న మొదటి కోల్డ్ స్టోరేజ్ కావడం విశేషం.అదే విధంగా, ఆరెంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లకు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవానికి ఇళ్లు ప్రతీక అని, ప్రభుత్వం పారదర్శకంగా, అవినీతి రహితంగా ఇళ్లు అందజేస్తుందని స్పష్టం చేశారు. తరువాత ఆరెంపుల నుంచి ఖమ్మం వరకు రూ.77 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు, రూ.20 లక్షలతో పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్, రూ.13.50 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులు, రూ.15 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు 139 మందికి మొత్తం రూ.44.69 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. రైతులు, పేదల సంక్షేమమే లక్ష్యం మంత్రి కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ: రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మెట్రిక్ టన్నుల గిడ్డంగులు నిర్మించనున్నామని,రైతుల కోసం పంటల నిల్వ సదుపాయాలు అత్యల్ప ధరలకు లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇప్పటివరకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ, ఎకరానికి రూ.12,000 రైతు భరోసా, సన్నబియ్యానికి అదనంగా క్వింటాళ్లకు రూ.500 బోనస్ ఇవ్వడం జరిగిందని వివరించారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు 11 లక్షల మందికి, పాత కార్డులలో 7 లక్షల మందికి కొత్త పేర్లు చేర్చామని చెప్పారు.ఇప్పటికే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేసి, భవిష్యత్తులో మరిన్ని విడతల్లో ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కేవలం కమీషన్ కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ చేపట్టి అది ప్రారంభించిన వారికే కూలిపోయిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అవినీతి లేకుండా ప్రజలకు ఇళ్లు కట్టిచ్చేలా సంస్కరణలు తీసుకువస్తోందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎం.డి. డాక్టర్ కొర్ర లక్ష్మి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీ రామానుజం, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఈ కార్యక్రమాల్లోహాపాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి లారీలో చెలరేగిన మంటలు




**రామాయంపేట, సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి):**
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ఘోర ప్రమాదం తప్పింది. సీసీ రోడ్డు పనుల కోసం కంకర సరఫరా చేస్తూ వచ్చిన లారీపై విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే లారీకి సుమారు 70 శాతం వరకు నష్టం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల పండగ



**మల్యాల, సెప్టెంబర్ 24(మన వార్త ప్రతినిధి)** మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యాధికారి డా. మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ వైద్య విభాగాల్లో 316 మందికి వైద్య సేవలు అందించారు. జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రజలలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డా. శ్రీనివాస్, జిల్లా పర్యవేక్షకులు డా. జైపాల్ రెడ్డి, ఇతర ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**నిజాంపేట సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన విలేకరి కట్టప్రభాకర్ తమ్ముడు కట్ట శ్రీనివాస్(55) ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. అలాగే నిజాంపేటకు చెందిన బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ అజీజ్, తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ (90) ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఇరువురు కుటుంబాలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్అందె కొండల్ రెడ్డి,బాపు రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్యామ్ రెడ్డి,మాణిక్ రెడ్డి,మాజీ సర్పంచ్ సంగు స్వామి, మావురంరాజు,రెడ్డి శెట్టి రవీందర్,రాములు గౌడ్, నారాగౌడ్, కనకరాజు,నాగరాజు,తాడం మల్లేశం,సుర మల్లేశం, నాయకులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసం...



**నిజాంపేట సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలో నార్లపూర్, కల్వకుంట,గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ మాసం సందర్భంగా పిల్లల తల్లులకు పోషకాహారాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఫర్జానా, అరుణ, విజయ శిరీష, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## టీనేజర్ల భద్రత పోషన ఆరోగ్య పరిరక్షణ అంశాలపై జిల్లాస్థాయి అవగాహన...

**–హాజరైన అదనపు కలెక్టర్ అదనపు డిసిపి...**

**యదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంనందు మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న "స్నేహ" కార్యక్రమంపై జిల్లా స్థాయి అవగాహన సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 15%-%18 ఏళ్ల వయసు గల యువతీ యువకులకు భద్రత , పోషకాహారం , సాధికారత , ఆరోగ్య పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించడమే కాకుండా, వారిని విద్య కొనసాగింపు , ఉపాధి నైపుణ్యాలు , ఆర్థిక స్వావలంబన వైపు దారితీసే చర్యలు చే పడతారు. జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పలు విభాగాలు:- డీ.ఆర్.డి.ఓ , మహిళా-శిశు సంక్షేమం , విద్య , ఆరోగ్యం , పోలీస్ , పంచాయతీ రాజ్ , కార్మిక , నైపుణ్యాభివృద్ధి తదితర విభాగాలు కలసి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాయి. స్నేహా సంఘాల ద్వారా గ్రామ స్థాయిలో యువతీ యువకులకు సమాజంలో భద్రత , హెల్త్ , న్యూట్రిషన్ , బాల్య వివాహాల నివారణ , మానసిక-సామాజిక సమస్యలు , కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై క్రమం తప్పని శిక్షణలు , చర్చలు జరుగుతాయి. జిల్లాలోని ప్రతి గ్రామంలో కనీసం 5 నుండి 15 మంది సభ్యులతో స్నేహా సంఘాలు ఏర్పాటు చేసి , నెలకు కనీసం రెండు సార్లు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదనపు డిసిపి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక పోలీసు ఇట్టి కార్యక్రమములపై చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు , జిల్లా యస్.సి సంక్షేమ అధికారి శ్యాం సుందర్ , జిల్లా ఉపాధి కల్పనా అధికారి సాహితి , జిల్లా ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ అధికారి రమణి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మనోహర్ , జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనుంజనేయులు , మెప్మ పై.డి రమేష్ , అదనపు డి.ఆర్.డి.ఓ కొత్త జంగారెడ్డి , జిల్లా ప్రాజెక్ట్ మేజర్ ప్రభాకర్ , అదనపు ప్రాజెక్ట్ మేనేజర్లు సేర్ప్ గారలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన భక్తులు...




**నిజాంపేట సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి )** నిజాంపేట మండల కేంద్రంలో దుర్గామాత దీక్ష తీసుకున్న స్వాములకు బుధవారం గ్రామానికి చెందిన జిపి.స్వామి,స్వగృహంలో అన్నదాన బిక్షను స్వాములకు అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మెటి నాగరాజు, ఉపాధ్యక్షులు తుమ్మలి రమేష్, కోశాధికారి బజార్ చిన్న తిరుమల్ గౌడ్, లచ్చపేట రాములు గౌడ్, సదాశివలింగం, నాయిని వెంకటేశం,సిద్ధరాంరెడ్డి, రంజిత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, నవీన్,శివ,కర్ణాకర్,వినయ్ గౌడ్,మహేష్,ప్రశాంత్, బూరుపల్లి శివకుమార్,చంద్రకాంత్ గౌడ్, దుర్గామాత స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెలను తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ దసరా కానుకగా ఇవ్వాలి



**హసనర్తి సెప్టెంబర్ 24(మనవార్త ప్రతినిధి):** ప్రజలకు అందించే ప్రతి పథకంలో కోతలు పెట్టటం మంచిది కాదు. రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ కానుకగా మహిళలకు ఇస్తున్న చీరలను, తెలంగాణలోని మహిళలందరికీ ఇచ్చి గౌరవించాలని నేదునూరి జ్యోతి మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆమె బుధవారం హసన్పర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం కేవలం మహిళా పొదుపు సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోందని,ఇది ఎంత మాత్రం మంచిది కాదని కొంతమంది మహిళలకు ఇచ్చి, కొంతమంది మహిళలకు ఇవ్వకుండా ఉండటం ఒక రకంగా వారిని అవమానించటమేనని నేదునూరి జ్యోతి అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి,రాష్ట్రంలోని మహిళలందరికీ దసరా కానుకగా చీరెలను పంపిణీ చేయాలని కోరారు. కొంతమందికి ఇస్తే లాభం కంటే ప్రభుత్వానికి నష్టం ఎక్కువ జరుగుతుందని ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలని హెచ్చరించారు ఈ సమావేశంలో దొమ్మాటి ప్రవీణ్ కుమార్, కౌసల్య, రమా,అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## 10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం....

**–వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి ఆదిత్య...**




**పెబ్బేరు. సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి)** 10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం చేసిందని వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి ఆదిత్య అన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి ఆదిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిటి ఆదిత్య మాట్లాడుతూ...రాష్ట్రంలో గత 10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ప్రజాపాలనకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి పనులు విజయవంతంగా అమలుపరుస్తుందని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అవలంబిస్తుందని చెప్పారు. గత 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి అవకాశం కల్పిస్తామన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీలు లేవన్నారు. తెలంగాణ మాదిరిగా కేంద్రంలో పదేళ్ల పాలనను ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు. రాజకీయాల్లో కార్యకర్తలు,యువత పాత్ర ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు దివాకర్,ప్రధాన కార్యదర్శి సూగుర్ శివ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు గాంధీ,మణిదీప్,పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,వైస్ ప్రెసిడెంట్ అనిల్,సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్,శ్రీరంగాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, సొప్పరి రమేష్,వినోద్,శ్రీరామ్,వరప్రసాద్,నరేష్,పురుషోత్తం,ప్రవీణ్,ఇమ్రాన్ మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వరుడు షాపింగ్ మాల్ ని ప్రారంభించిన నాయిని నీలిమ



**హనుమకొండ సెప్టెంబర్ 24(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సుబేదారి అర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి వద్ద నూతనంగ ఎర్పాటు చేసిన వరుడు షాపింగ్ మాల్ ని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగ వరుడు షాపింగ్ మాల్ నిర్వహకులు బోగ కైలాసం ని అభినందించారు,అంతకుముందు షాప్ నిర్వహకులు నాయిని నీలిమా రెడ్డి ని పూల బోకెతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు షాప్ నిర్వహకులు తదితరులు ఉన్నారు.

## చేగుంట లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు...

**–పత్రాలు చూపించని 69 ద్విచక్ర వాహనాలు రెండు ఆటోలు స్వాధీనం...**

**–తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్...**

**చేగుంట సెప్టెంబర్ 24(మన వార్త ప్రతినిధి)** ప్రజల్లో కలిసి పనిచేసేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా చేగుంట బస్టాండ్ వీధులు, ఎన్జీవో కాలనీలో బుధవారం ఉదయం పోలీస్ లు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వీధుల్లోని ఇండ్లలో ఎవరెవరు ఉంటున్నారు వారు వినియోగిస్తున్న వాహనాల వివరాలను తెలుసుకున్నారు. సరైన పత్రాలు చూపించని 69 ద్విచక్ర వాహనాలతో పాటు రెండు ఆటో లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పోలీస్ శాఖ పనిచేయాలనే ఉద్దేశంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. చేగుంట పట్టణంలో వివిధ పరిశ్రమల్లో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికులు నివాసముంటున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలను రహస్యంగా ఉంచుతారని అనుమానం ఉన్న ఇళ్లలో తనిఖీలు చేశామని కొత్త వ్యక్తులకు ఇంటిని అద్దెకు ఇచ్చేముందు వ్యక్తుల పూర్తి వివరాలను తెలుసుకొని ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో అనుకోకుండా జరిగే సంఘటనలు శాంతి భద్రతలకు సంబంధించినవి ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ గాని 100 నంబర్ కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూయిస్తే వాటిని యజమానులకు అప్పగిస్తామని డిఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ రామాయంపేట సిఐలు రంగాకృష్ణ, వెంకటరాజా గౌడ్, ఎస్సైలు చైతన్య కుమార్ రెడ్డి, నారాయణ గౌడ్,శివ నర్సింలు, నరేష్, సృజన, లింగం తోపాటు తూప్రాన్ డివిజన్ పరిధిలోని 110 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలి




**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ సెప్టెంబర్ 24(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని పౌర సరఫరాలు,డీఆర్డీఏ,వ్యవసాయ, తదితర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వానాకాలం ఖరీఫ్ సీజన్ 2025-26 లో ధాన్యం కొనుగోలు, ఏర్పాట్లను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులు,రైస్ మిల్లర్లు,ప్యాడీ కాంట్రాక్టర్స్ తో సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పచ్చిగా ఉన్న వరి పొలం హార్వెస్టరులు కోయకుండా అగ్రికల్చర్ అధికారులు చూసుకోవాలని అన్నారు.పొలం బాగా ఉన్నప్పుడు వరి కోత ప్రారంభించేవిధంగా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టార్పాలిన్లు,వెయింగ్ మిషన్లు, మాయిశ్చర్ మిషన్లు,టెంట్, వాటర్,తదితర ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు.అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు.అక్టోబర్ 5నాటికల్లా అన్నీ ఏర్పాట్లు చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయే అన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు.ధాన్యం తరలింపు విషయంలో రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.ధాన్యాన్ని భద్రపరిచేందుకు గోదాంలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తూకాలకు సంబంధించి సామగ్రిని తూనికలు,కొలతల శాఖ అధికారులు తనిఖీ లు నిర్వహించి ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు.సంబంధిత శాఖలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీ గా సాగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా సివిల్ సప్లై అధికారి మహేందర్,డీఆర్డీవో మేన శ్రీను,జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎంవీఐ వేణుగోపాల్,ఎఫ్.సీ.ఐ.మేనేజర్ రాజేంద్ర ప్రసాద్,జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి,మార్కెటింగ్ అధికారి సురేఖ,తూనికలు, కొలతలు, వ్యవసాయ అధికారులు,ఏపీఎంలు,రైస్ మిల్లర్లు,ప్యాడీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అవని జూనియర్ కాలేజీ ప్రేషర్స్ డే సంబరాలు




**హసన్ పర్తి సెప్టెంబర్ 24(మనవార్త ప్రతినిధి)** హనుమకొండ జిల్లా భీమారంలోని అవని జూనియర్ కాలేజీలో బుధవారం ఆరోహన్ పేరిట ప్రేషర్స్ డే కార్యక్రమన్ని సందడిగా ఘనంగా జరుపుకున్నారు 2025-26విద్య సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యర్థుల పరిచయ కార్యక్రమం ఆరోహన్ ను ముఖ్య అతిథిగా చైర్మన్ జక్కుల శ్యామ్ ప్రసాద్ ప్రారంభించరు.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ, నీట్ లకు కార్పొరేట్ స్థాయి విద్య అందించే దిశగా అవని కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాలేజీ సెక్రటరీ బోపెల్లి రాము మాట్లాడుతూ.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసాలని విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఇక్కడ కల్పిస్తూ నాణ్యమైన భోజనం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విశిష్ట అతిథి మాట్లాడుతూ జక్కుల శ్రీనివాస్ విద్యార్థి దశ నుండి కీలకమైనదాని.ఉన్నత లక్ష్యాలను నిర్దించుకునే అందుకు తగ్గట్టుగా పట్టుదలతో శ్రమించి లక్ష్యాన్నీ చేరుకోవాలని అన్నారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన ముత్యాలు పాటలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ అంశాలతో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు తోట రఘు, అంబరగొండ సంతోష్,ఎర్రం రమేష్, దయాకర్,రాజ్ కుమార్, యకాంతం,రాజు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి పూజలు



**కొండగట్టు సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి)**

కొండగట్టులో గౌడ సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులతో, దీక్ష భవానీలతో ఆలయం కిటకిటలాడింది. దుర్గాదేవి ప్రత్యేక అలంకరణలో ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి సందర్భంగా ప్రత్యేక హారతులు సాంప్రదాయ మంగళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## అజీంప్రేంజీ స్కాలర్‌షిప్‌లకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలి



**-మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 24 (మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం: అజీంప్రెంజీ స్కాలర్‌షిప్‌లకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలనీ మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు గుర్తింపు పొందిన ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ వంటి కోర్సుల మొదటి సంవత్సరంలో చేరిన బాలికలు అజీంప్రెంజీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఈ స్కాలర్‌షిప్ పొందేందుకు ప్రభుత్వ పాఠశాలలు/కళాశాలల్లో 10వ మరియు 12వ తరగతులు ఉత్తీర్ణులైన బాలికలే అయ్యి ఉండాలని తెలిపారు. ఈ ఏడాది స్పాట్ అడ్మిషన్లు పొందిన బాలికలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ స్కాలర్షిప్ కు ఎన్నికైన వారికి సంవత్సరానికి 30,000 పొందుతారని మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ **www.azimpremjifoundation.org** లేదా మైనారిటీ సంక్షేమ సంఘం నంబర్: 8520860785కి కాల్ చేయాలని సూచించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు




**-ఎస్ఐ కాశీనాథ్...**

**జహీరాబాద్, సెప్టెంబర్ 24 (మన వార్త):** చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా శిక్ష నుండి తిప్పించుకోలేరని జహీరాబాద్ గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ మండల పరిధి దిడిగి గ్రామ శివారులో ఒక చెట్టు కింద పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందగా, పేకాట ఆడుతున్న స్థావరం పై దాడి చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. 6 మంది జూదరులను, 17 వేల 6 వందల ఇరువై రూపాయలను, 6 మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కాశీనాథ్ స్పష్టం చేశారు.

## నెలాఖరులోగా 124 కోట్ల బకాయిలు చెల్లించాలి...




**-జిల్లా రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** రేషన్ డీలర్లకు రావాల్సిన కమీషన్ బకాయిలు రూ.124 కోట్లను ఈ నెలాఖరు లోపు చెల్లించాలని రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. లేకపోతే అందులో భాగంగా అక్టోబరు 1 , 2 తేదీల్లో యాదాద్రి జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయం ఎదుట శాంతి యుతంగా ఉపవాస నిరసన దీక్షను చేపడతామని భువనగిరి మండల సంఘం అధ్యక్షుడు గంగాదేవి మహేష్ , జిల్లా రెషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి ప్రకటించారు. అయినా, ప్రభుత్వం బకాయిలు చెల్లించక పోతే అక్టోబరు 3 నుంచి రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని ఆయన హెచ్చరించారు. పండుగ సమయంలో తమ బకాయిలు విడుదల కాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలుగా తమ కమీషన్ డబ్బులు చెల్లించడం లేదని , సుమారు రూ. 124 కోట్లు , గన్ని సంచులకు సంబంధించి సుమారు రూ.15 కోట్ల మేరా ప్రభుత్వం నుంచి తమకు రావాల్సి ఉందని పేర్కొన్నారు. వీటిని ఈ నెలాఖరు లోపు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భారీ ఉద్యమం



**-పరిష్కారం లేనిపక్షంలో ఉద్యమానికి సిద్ధమని హెచ్చరిక...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 24 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిబిబి మండల పరిధిలోని సుందరయ్య నగర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈరోజు సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం పరిశీలించింది. మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ, గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవని, 60 ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకు శిథిలావస్థలో ఉండటం వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయాలని, కొత్త వాటర్ ట్యాంకు నిర్మించాలని, అలాగే ముస్లిం కాలనీలో గుంతల రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సిపిఎం నేతలు మాట్లాడుతూ, సుజాత గ్రామపంచాయతీ, కార్పొరేషన్ అధికారులను కలిసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని, తాగునీరు, రహదారులు, దోమల మందు పిచికారి, వీధి లైట్లు వంటి అంశాలపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భారీ ఉద్యమం చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు గండమాల భాస్కరరావు, పచ్చలగండమాల బచ్చలకూరశీను, గ్రామ శాఖ కార్యదర్శి సిరిగిరి మురళి, బాలు, భద్రమ్మ, చింతలబచ్చలకూర శ్రీనివాసరావు, మద్దెల ప్రసాద్, పద్మ, ఆదెమ్మ, కమల, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిజిహెచ్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా



**-సిబ్బంది తరఫున తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 24( మనవార్త ప్రతినిధి)**

**భద్రాద్రి కొత్తగూడెం టౌన్:** కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో బంగారు తల్లి బతుకమ్మ వేడుకలు ఈరోజు అంగరంగ వైభవంగా జరిగాయి. హాస్పిటల్ ఆవరణలో సిబ్బంది ఆడుతూ పాడుతూ పూల బతుకమ్మను సజీవంగా అలంకరించి సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ %-% "బతుకమ్మ ప్రకృతిని ఆరాధించే పండుగ. పూలతో అలంకరించిన బతుకమ్మ మా గృహాల ఆడపడుచుల సంతోషాన్ని ప్రతిబింబిస్తుంది. బంగారు తల్లి బతుకమ్మ మీ అందరికీ సకల ఆరోగ్య సంపదలు కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అన్నారు.అదే విధంగా సిబ్బంది మాట్లాడుతూ "బతుకమ్మలోని పువ్వులు, మా ఇంటి మహాలక్ష్మి నవ్వులు మళ్లీ మళ్లీ చూడాలనిపించే అపూర్వ దృశ్యం ఇది" అని ఆనందం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆడపడుచుల సాంప్రదాయ పండుగ బతుకమ్మను రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిజిహెచ్ సిబ్బంది తరఫున తెలంగాణ ఆడపడుచులకు హృదయపూర్వక బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలి



**హసన్ పర్తి సెప్టెంబర్ 24(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ మండలాలలో మండల పంచాయతీ కార్యాలయంలో నాలుగు నెలల జీతాలు లేక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చివరికి ఆ బాధ తట్టుకోలేక పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఆత్మహత్య చేసుకుంటున్నరని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బయ్యాగోని సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్మాటికి ఇవి ప్రభుత్వ హత్యలే అని మండిపడ్డారు మొన్నటికి మొన్న సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి మండల కేంద్రంలోని సోమిరెడ్డి అనే యువకుడు 3నెలల జీతాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితి ఆర్థిక సమస్యల వల్లే కంప్యూటర్ ఆపరేటర్లు జీతాలు లేక తమ కుటుంబాలను పోషించుకోలేని దయామని స్థితిలో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేరుస్తూ తక్షణమే మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని మరణించిన కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం చేకూర్చాలని.మరోసారి ప్రభుత్వ ఉద్యోగాల్లో వేతనాల ఆలస్యాలు ఎంతటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తున్నాయో సమాజంలో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

## మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు




**గజ్వేల్ సెప్టెంబర్ 24 మన వార్త ప్రతినిధి** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. బుధవారం బ్యాంక్ డ్రైవ్ లో పట్టుబడ్డ 23 మందికి రూ. 35వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ వాహన తనిఖీలలో మద్యం తాగిహా వాహనాలు నడిపిన 23 మందికి రూ.35 వేల జరిమానవిధించమన్నారు.సిబ్బందితోహా గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్‌హా పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలోహాహా వాహనాలు తనిఖీ చేశమన్నారు. 23, మంది వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా రిపోర్టు వచ్చిందన్నారు.అనంతరంహా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌హా శ్రీమతి స్వాతి గౌడ్,ముందు హాజరుపరచగా విచారణ చేసి జరిమానా విధించారన్నారు.మద్యం తాగి వాహనాలు నడవద్దని,రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్‌హా డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ పై దాడి హేయం..



**-మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి):** మహబూబ్ నగర్ కమిషనర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ జమ్మికుంట మున్సిపాలిటీ సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.మహబూబ్ నగర్ మున్సిపాలిటీ కమీషనర్ ప్రవీణ్ రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి దుర్భాషలాడి,దాడి చేయడం హేయమైన చర్య అని, అతని పై కటిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ పక్షాన, కమీషనర్ అసోసేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై దుర్భాషలాడుతూ, దాడి చేయడం సరైన పద్ధతి కాదని, అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాదికారులు స్పందించి మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని, మహబూబ్ నగర్ కమీషనర్ పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెలబుల్ కింద అరెస్టు చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక,రాత్రి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే శాఖ మున్సిపల్ శాఖ అని ఇలాంటి దాడి చేసిన వ్యక్తిపై భవిషత్తులో ఎన్నికల్లో పోటి చేయకుండా కటిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఈ పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని, మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నామని, ఆయనకు జమ్మికుంట మునిసిపల్ పక్షాన సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై కటిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ వికాస్, జె ఏ ఓ రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసుర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ సోదరులు హర్షం..



**- నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులో కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్,శాదిఖానలకు నిధులు మంజూరు...**

**జమ్మికుంట/హుజూరాబాద్, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సోదరులు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలో బోర్నపల్లిలో గల శాదిఖాన కమ్యూనిటీ హాల్ పది లక్షల రూపాయలు,హుజూరాబాద్ మండల పరిధిలోని కందుగుల కమ్యూనిటీ హాల్ కు పది లక్షలు,పెద్ద పాపయ్యపల్లి కబరిస్తాన్ ప్రహరీ గోడకు అయిదు లక్షలు,వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గల హసీర్ ఖానాకు నాలుగు లక్షలు అన్ని మొత్తం కలిపి 29 లక్షల విలువ చేసే నిధులను ఎస్డిఫ్ ఫండ్ ద్వారా ప్రణవ్ బాబు మంజూరు చేపించారని వారికి, జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వడమే కాకుండా వాటిని ఆచరణలో పెడుతున్నారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# క్వింటాల్ పత్తి 6,050 పలికింది..



**జమ్మికుంట, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి):**


జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ కు కొత్త పత్తి బుధవారం రూ 6,050 పలికింది.18 వాహనాలలో 98 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.మోడల్ ధర రూ 4800, కనిష్ట ధర 4500 పలికింది. సంచులలో కొత్తపత్తిని 13 మంది రైతులు 22 క్వింటాలు విక్రయానికి తీసుకొని వచ్చారు. గరిష్ఠ ధర రూ 5,600, మోడల్ ధర రూ 5000,కనిష్ట ధర రూ 4500 వ్యాపారులు కొనుగోలు చేశారు. క్రయవిక్రయాలను ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం, గ్రేడ్ -2కార్యదర్శి రాజా పర్యవేక్షించారు.

# షార్ట్ సర్క్యూట్ తో కారు దగ్ధం..



**జమ్మికుంట/హుజూరాబాద్, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి)**: హుజురాబాద్ పట్టణంలో బుధవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ తో కారు దగ్ధమైంది.పట్టణంలో సూపర్ మార్కెట్ నిర్వహిస్తున్న కొమురవెల్లి సంతోష్ తన కారును సర్వీసింగ్ చేయించాడు. రాత్రి కారును ఇంటి ముందు పార్క్ చేశాడు. బుధవారం ఉదయం బయటికి వెళ్లేందుకు కారును స్టార్ట్ చేయగా ఒక్కసారిగా ఇంజన్ నుండి పొగలు వచ్చి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సంతోష్ మంటలను ఆర్పడానికి ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. క్షణాల్లోనే మంటలు కారు మొత్తం వ్యాప్తి చెందాయి దాంతో సంతోష్ ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆపివేశారు.అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది.

# ధనలక్ష్మి అమ్మవారికి 3వ రోజు నవకలుష పంచామృత అభిషేకం



**-అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం...**

**-ధనలక్ష్మి అమ్మవారికి లోక క్షేమం కాంక్షిస్తూ సర్వ సంపద సమృద్ధికై హవనమును...**

**-దసర శరన్నవరాత్రోస్థవాల్లో భాగంగా ధనలక్ష్మి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

దేవి శరన్నవరాత్రోస్థవాల్లో భాగంగా తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో మూడవ రోజు శ్రీ ధనలక్ష్మి అమ్మవారికి నవకలుష పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదార విందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. దసర శరన్నవరాత్రోస్థవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ ధనలక్ష్మి అమ్మవారికి లోకక్షేమం కాంక్షిస్తూ , సర్వ సంపద సమృద్ధికై హవనమును నిర్వహించారు. దసర శరన్నవరాత్రోస్థవాల కార్యక్రమంలో భాగంగా ధనలక్ష్మి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవను ఆలయ అర్చక స్వాములు విశేషంగా నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖాన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి



**-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానలో సూపర్వైజర్, పేషంట్ కేర్,సెక్యూరిటీ గార్డ్, ఇతరాత్ర పనులు చేయడానికి ప్రభుత్వం వద్ద కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అర్హత లేని వ్యక్తులను వేల రూపాయలు వారి వద్ద తీసుకుని ఉద్యోగంలో పెట్టుకోవడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు.దాని కారణంగా హాస్పిటల్ కు వచ్చే రోగులను సరిగ్గా పట్టించుకోకపోవడమే కాకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇక్కడ సరైన చికిత్స జరగదని మీరు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళండి అని వరంగల్, హన్మకొండ,కరీంనగర్, జమ్మికుంట లాంటి ప్రాంతాలకు పంపించి పేద ప్రజలను ఘోరంగా మోసం చేశారని సంపత్ రావు ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రులతో కుమ్మక్కై లక్షల రూపాయలు కమిషన్ తీసుకొని రోగులకు తీవ్ర నష్టం చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో జిల్లా కలెక్టర్ దీనిపైన విచారణ జరిపి అక్రమాలు జరిగాయని నిర్ధారన కావడంతో సుమారు 20మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారని తెలిపారు.కానీ ఎలాంటి అర్హత లేకున్నా వేల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇచ్చిన కాంట్రాక్టర్ పైన చైర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పేద ప్రజలను (రోగులను) నిండా ముంచడానికి కారణమైన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని అతని కాంట్రాక్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనట్లయితే ఇలాంటి అక్రమార్కులకు (కాంట్రాక్టర్) అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు.

# వేములవాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు



**-పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి....**

**వేములవాడ సెప్టెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ కోర్టు ఆవరణలో బుధవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళ న్యాయవాదులు జ్యూడిషల్ సిబ్బందితో కలిసి జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ దేవుళ్లను పూలతో పూజిస్తాము, కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కర్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మహిళా న్యాయవాదులు కొడిమ్యాల సంగీత, జక్కుల పద్మ, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, బూర సరిత, మమత, నక్క వేద జ్యూడిషల్ మహిళా సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘముఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి )**

వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగముగా పట్టణం లో మున్నూరు కాపు కుల బాంధవులలో పలువురు డాక్టర్స్,వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది వీరిలో డాక్టర్ నామాల ప్రదీప్, డాక్టర్ కోయినేని రాజేందర్ , డాక్టర్ అయితం పరశురాం, డాక్టర్ మట్లపల్లి మహేందర్, నామాల ప్రసాద్, నామాల ప్రశాంత్, నామాల ప్రణీత్, కోయినేని హరిప్రసాద్, కోయినేని శివశంకర్, నంది రమేష్,నందిగోవర్ధన్,తొగరిసాయికుమార్, నరిగె శ్రీనివాస్, ఇట్టి కుల బాంధవులలో ఒక్కో సభ్యునికి 25,000 ల రూపాయలతో తమ సభ్యత్వాలు తీసుకొన్నారు అలాగే వేములవాడ పట్టణంలో ఉన్న మున్నూరు కాపులు ఎవరైనా తమ సభ్యత్వాలు నమోదు చేసుకోవాలంటే వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘంలో సంప్రదించగలరని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో వేములవాడ పట్టణమున్నూరు కాపు సంఘము అధ్యక్షులు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి,బింగిశ్రీనివాస్,ప్రధానకార్యదర్శిసోమినేనిమహేష్,ఉపాధ్యక్షులు ఉప్పుల దేవరాజ్, వరి లక్ష్మీనారాయణ, మంత్రిపల్లి మల్లేశం, ఆకుల శ్రీనివాస్, నమాల శేఖర్, కూరగాయల శంకరయ్య, కోశాధికారి రామతీర్థపు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి జయవరపు శ్రీధర్, కార్యదర్శులు చిలుక దేవరాజు, ఇప్పపూ ల వినోద్, బుట్టి రమేష్, రైకనపాట అంజయ్య, జాయింట్ సెక్రటరీ బోనాల శివ, మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్, చేకూర్తి నవీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీ నివాస్ ని కలిసిన మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్



**వేములవాడ సెప్టెంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)**వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఆది శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారిని శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కొండ దేవయ్య పటేల్ కి విజయవంతంగా విదేశాల పర్యటన పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు కొండ దేవయ్య పటేల్, స్థానిక వేములవాడ పట్టణ మున్నూరు కాపు సభ్యులు మున్నూరు కాపు కుల అభివృద్ధి గురించి భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తోనిచర్చలుజరిపారు ఈ కార్యక్రమంలో కూరగాయల కొమరయ్యపటేల్, కోయి నేని బాలయ్యపటేల్, ఇప్పపుల అజయ్ పటేల్, తోటరాజుపటేల్, బొందిల మహేష్ పటేల్, ఉప్పుల దేవరాజుపటేల్, వరి లక్ష్మణ్ పటేల్, చిలుక దేవరాజుపటేల్, చేకూర్తి నవీన్ పటేల్ మున్నూరు కాపు కుల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి- ట్రాఫిక్ సిఐ మురళి



**గజ్వేల్ సెప్టెంబర్ 24 మన వార్త ప్రతినిధి** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో అంగడి సందర్భంగా వాహన దారులకు సూచనలు చేసిన ట్రాఫిక్ సిఐ మురళి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో రోజు రోజుకు ట్రాఫిక్ ఎక్కువైందని, పండుగల సమయాల్లో ఎక్కువ అవుతుందని,ప్రజలు రోడ్డు నియమాలు పాటించాలని, షాపింగ్ చేసే సమయంలో అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని,ఒక పద్ధతి ప్రకారం వాహనాలను నిలిపి,షాపింగ్ చేయాలని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరి ధరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ జగదీష్ ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అందానికి ఆహారం



వేసవిలో అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రాసినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి. విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడంతోపాటు ముడతలు పడకుండా చూస్తాయి. ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు

## ఎర్రగడ్డలతో ఎనలేని ఆరోగ్యం..



ప్రకృతిలో దొరికే చాలా రకాల కూరగాయలు, పండ్లు మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయి. అలాంటి వాటిలో చిలగడదుంప కూడా ఒకటి. వీటిని రోజూ తినడం వల్ల మనకు ఆనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. కాబట్టి వీటిని రోజూ తినడం వల్ల ఎలాంటి ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. చిలగడదుంపలు అందరికీ ఇష్టం. కానీ ఇక్కడ తలెత్తే ప్రశ్న ఏమిటంటే వీటిని ప్రతిరోజూ తినవచ్చా? అని. చిలగడదుంపలలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. మీరు ఒక నెల మొత్తం చిలగడదుంపలను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే కలిగే ప్రయోజనాలు చూసుకుంటే.. చిలగడదుంపలలో ఉండే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా శక్తిని విడుదల చేస్తాయి. దీని వల్ల మనకు రోజంతా శక్తి అందుతుంది. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని పేర్కొంది. ఒక మీడియం చిలగడదుంపలో మీ రోజువారీ అవసరం కంటే ఎక్కువ విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యం, చర్మం, రోగనిరోధక వ్యవస్థకు చాలా మంచిది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి కూడా మీ శరీరాన్ని రక్షిస్తుంది, బలపరుస్తుంది. అయితే, ఇక్కడ గుర్తుంచుకోవాల్సి విషయం ఏమిటంటే పెద్ద మొత్తంలో విటమిన్ ఎ తీసుకోవడం పట్ల మీరు జాగ్రత్తగా ఉండండాలి. చిలగడదుంపలలోని బీటా-కెరోటిన్ సహజ యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షిస్తుంది. డెర్మాటో-ఎండోక్రినాలజీ పరిశోధన ప్రకారం, కెరోటినాయిడ్లు అధికంగా ఉండే ఆహారాలు చర్మ రూపాన్ని మెరుగుపరుస్తాయి. చిలగడదుంపలలో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంతో పాటు గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. బ్రిటిష్ మెడికల్ జర్నల్ పరిశోధన ప్రకారం, పొటాషియం అధికంగా ఉండే ఆహారం అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు ప్రతిరోజూ చిలగడదుంపలు తినడం పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

# సర్కారు నిధులు.. అభివృద్ధి పరుగులు...

**-పెబ్బేరు పట్టణ అభివృద్ధికి 15కోట్ల నిధులు మంజూరు...**
**-పెబ్బేరు పట్టణాభివృద్ధికి పెద్దపీట వేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**
**-పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు...**




**పెబ్బేరు. సెప్టెంబర్24 (మన వార్త ప్రతినిధి)** పట్టణాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు తగినట్లుగా నిధులు విడుదల చేస్తోంది. పెబ్బేరు మున్సిపాలిటీని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పెబ్బేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం జీ.ఓ.ఆర్.టీ. నంబర్ 254 ప్రకారం ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం 15కోట్ల నిధులను మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండల నాయకులు బుధవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెబ్బేరు పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేపట్టి స్థానిక నాయకులు అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. ఎన్నికల సమయంలో పెబ్బేరు పట్టణానికి వందల కోట్ల నిధులను మంజూరు చేస్తానని చెప్పిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారని, పెబ్బేరు పట్టణంలోని సీసీ రోడ్లు,డ్రైనేజీలు,పార్కుల నిర్మాణం,పట్టణంలోని కూడళ్ళ అభివృద్ధి కోసం ఈ నిధులను వినియోగించనున్నారని తెలిపారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించిన ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ,మంత్రులు జూపల్లి,వాకిటి శ్రీహరి,ఎంపీ మల్లురవికి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజశేఖర్,యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,గంధం రంజిత్ కుమార్,రామన్ గౌడ్, ఎండి షకిల్,జగదీశ్వర్ రెడ్డి,సత్యనారాయణ,ధూపం సర్వేష్,రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎమ్మార్వోను సస్పెండ్ చేయాలి

**-అన్ని డ్రైవరే చూసుకున్నప్పుడు ఎమ్మార్వో ఎందుకు..?**
**-ఎమ్మార్వో తో సంబంధం లేదు డ్రైవర్ని కలిస్తే చాలు..?**
**-కర్త,కర్మ, క్రియ మొత్తం అన్నీ డ్రైవరే..?**



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 24, మనవార్త.** తాసిల్దార్ కార్యాలయంలో పెద్ద ఆఫీసర్ ఎవరైనా ఉన్నారంటే అది ఎమ్మార్వో అని చెప్పుకోవాలి. కానీ ఇక్కడ అలా కాదు ఈ కార్యాలయంలో పెద్ద ఆఫీసర్ డ్రైవరే. ఏ పని అయినా డ్రైవర్ని కలిస్తే ఇట్టే అయిపోతుందట. ఈ తాసిల్దార్ కార్యాలయం ఎక్కడో తెలుసా మీకు..? పూర్తి వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహశీల్దార్ కార్యాలయం. ఇక్కడ ఏ పని కావాలన్న ఎమ్మార్వో నీ కలవనవసరం లేదు. కేవలం ఆయన కారు డ్రైవనీ కలిస్తే చాలు, ఎంత పెద్ద పని అయినా అయిపోవాల్సిందే. డ్రైవర్ తోనే కంప్యూటర్ ఆపరేటింగ్ పనులు, అన్ని పనులు చేయిస్తున్న షాడో తహశీల్దార్. పాపం ఆ ఎమ్మార్వో ఏం చేస్తాడు మరి ఆయనకి సరిగా కళ్ళు కనిపించవట. అందుకే ఆయన బాధ్యతలు అన్నీ డ్రైవర్ కి అప్పగించాడట. కళ్ళు కనిపించక ప్రజా సమస్యల్ని గాలికి వదిలేస్తున్న ఆ ఎమ్మార్వో మాకెందుకు అంటున్న స్థానిక ప్రజలు. మండలంలోని ప్రథమ వ్యక్తి అయిన ఎమ్మార్వో ప్రజల అవసరాలను ప్రజల సమస్యలను త్వర త్వరగా పరిష్కరించాల్సింది పోయి నాకేం పట్టనట్టుగా అన్ని బాధ్యతలు ఏ అర్హత లేనటువంటి డ్రైవర్ కి అప్పగించడం, ఆ డ్రైవర్ ఏమో మా మీద పెత్తనం చెలాయించడం ఏంటి అని విమర్శిస్తున్న ప్రజలు. ప్రజల విమర్శలను పెడచెవిన పెడుతున్న ఎమ్మార్వో. ఇప్పటికైనా పై అధికారులు ఆర్డీవో లేదంటే కలెక్టర్ వెంటనే స్పందించి బాధ్యతలను మరిచి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఈ ఎమ్మార్వో ను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతున్న స్థానిక ప్రజలు. మనవార్త ప్రతినిధితో ఎమ్మార్వో వివరణ...మన వార్త ప్రతినిధి ఎమ్మార్వో తో మీ డ్రైవర్ ని కంప్యూటర్ ఆపరేటర్ విధుల నుండి ఎప్పుడు తొలగిస్తారని వివరణ కోరగా ఎమ్మార్వో స్పందిస్తూ నాకు కళ్ళు సరిగా కనపడవు. మా డ్రైవర్ కి కంప్యూటర్ ఆపరేటర్ బాధ్యతలు అప్పగిస్తే మీకు ఏమవుతుంది, నా ఆఫీస్ లో రూల్స్ లేవు..ఏమి లేవు..నా ఇష్టం వచ్చినట్టు నేను ఎవరినైనా నియమించుకుంటా మీరెవరు అడగడానికి అంటూ కోపమైనా ఎమ్మార్వో.

## అరటి ఆకులో భోజనం చేయడం వల్ల

# అనేక ఆరోగ్య ప్రయోజనాలు



ఆకే కదా అని తీసి పారేయడానికి వీల్లేదు. ఎందుకంటే..అరటి ఆకుల్లో భోజనంతో బోలెడు లాభాలు ఉన్నాయి. వండిన ఆహారాన్ని అరటి ఆకులో వడ్డించి భోజనం చేయడం ఒక సంప్రదాయం మాత్రమే కాదు.. పర్యావరణానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం అరటి ఆకులో భోజనం చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ చూద్దాం.. అరటి ఆకుల్లో పాలిఫినాల్స్ అనే సహజ పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు మన శరీరానికి హాని చేసే బ్యాక్టీరియాను నిరోధించడంలో సహకరిస్తాయి. వేడి ఆహారాన్ని ఆకుపై వడ్డించినప్పుడు ఈ పోషకాలు ఆహారంలో కలిసి శరీరానికి ప్రయోజనం చేకూరుస్తాయి. వేడివేడి ఆహారాన్ని అరటి ఆకులో తినడం వల్ల ఆ ఆకులోని మృదువైన పొర నుంచి ఒక ప్రత్యేకమైన సహజ సువాసన వస్తుంది. ఈ సువాసన ఆహారానికి అదనపు రుచిని జోడిస్తుంది. అందుకే అరటి ఆకులో తినే ఆహారం మరింత రుచిగా, కమ్మగా అనిపిస్తుంది. అరటి ఆకులో భోజనం పర్యావరణానికి ఎంతో ఉపయోగకరం. అరటి ఆకులు సహజమైనవి....100% జీవ విచ్ఛిన్నమైనవి. భోజనం చేసిన తర్వాత వాటిని వాడి పడేస్తే అవి సహజంగానే మట్టిలో కలిసిపోయి ఎరువుగా మారి పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయి. అరటి ఆకు వేడి ఆహారాన్ని సైతం తట్టుకోగలదు. అరటి ఆకుపై ఉండే సహజమైన మైనపు పొర వల్ల ఆహారం ఆకుకు అతుక్కోకుండా ఉంటుంది. అంతేకాదు వేడి వల్ల ఎలాంటి హానికరమైన రసాయనాలు విడుదల కావు. అరటి ఆకులో భోజనం తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అరటి ఆకులో ఉండే సహజ ఎంజైమ్‌లు జీర్ణక్రియకు సహాయపడతాయి. అలాగే శరీరంలో మంచి శక్తిని పెంచి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# సుజిత్ నమ్మకం ఖరీదు వందల కోట్లు



దశాబ్దంపైగానే అనుభవమున్నా ఇప్పటిదాకా కేవలం మూడు సినిమాలతో క్రేజ్ సంపాదించడం ఒక్క దర్శకుడు సుజిత్ కు మాత్రమే దక్కిన అదృష్టం. రన్ రాజా రన్ ఎంత సూపర్ హిట్ అయినా అదేమీ ప్యాన్ ఇండియా స్థాయిలో రీచ్ కాలేదు. అయినా సరే యువి క్రియేషన్స్, ప్రభాస్ జంటగా తనను నమ్మి సాహో అవకాశాన్ని ఇచ్చాయి. టెక్నికల్ గా ఋజువు చేసుకున్నా కమర్షియల్ గా దాని ఫలితం నిరాశ పరిచిన మాట వాస్తవం. ఆ తర్వాత ఏళ్ళ తరబడి ఎదురు చూపులకు దక్కిన వరంగా పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ దొరికింది. చిరంజీవి గాడ్ ఫాదర్ ఆఫర్ వచ్చినా సుజిత్ వద్దనుకోవడానికి కారణం అది రీమేక్ కావడమే. ఇప్పుడు సుజిత్ జీవితంలోనే అతి ముఖ్యమైన దశ వచ్చింది. తన ట్రాక్ రికార్డుతో సంబంధం లేకుండా ఓజి మీద విపరీతమైన హైప్ వచ్చింది. దీనికి కారణం కేవలం పవన్ కళ్యాణ్ అని చెప్పలేం. ఎందుకంటే ఇంత హైప్ హరిహర వీరమల్లు, బ్రో, భీమ్లా నాయక్, వకీల్ సాబ్ కు రాలేదు. కానీ ఓజికి మాత్రమే ఎందుకు కనిపిస్తోందంటే సుజిత్ ఓజి అనే పేరుని బ్రాండ్ గా మార్చి దాని మీద సృష్టించిన నమ్మకం. గతంలో పవన్ పంజాలో గ్యాంగ్ స్టర్ గా నటించినప్పటికీ అంతకు మించిన ఇంటెన్స్ డ్రామా ఓజిలో చూపించబోతున్నాననే హామీ అనౌన్స్ మెంట్ పోస్టర్ నుంచి ఇస్తూనే వచ్చాడు. ఇక టీజర్ ఒక మినీ సునామిలాగా దూసుకుపోయింది. ఇక చివరి ఘట్టంలో అడుగుపెట్టబోతున్న సమయంలో అంచనాలు ఆకాశాన్ని దాటుతున్నాయి. సుజిత్ కు రాజమౌళి, త్రివిక్రమ్, సుకుమార్ లాగా వందల కోట్ల లాభాలు తెచ్చిపెట్టిన సినిమాలు లేవు. కేవలం ఒక హిట్టు ఒక ఫ్లాపు ఉన్నాయి.

# నా పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుంది



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సుజిత్ దర్శకత్వంలో వస్తున్న 'ఓజీ'సినిమా దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించారు. పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రియా రెడ్డి 'ఓజీ' చిత్రంపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా పాత్రలో భావోద్వేగాలతో పాటు శక్తి కలిసి చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. ముఖ్యంగా ఈ సినిమాలో నేను మేకప్ వేసుకోకుండా నటించాను. రియలిస్టిక్‌గా కనిపించాలని కోరుకోవడంతో నేను కూడా అంగీకరించాను. పవన్ కళ్యాణ్ గారు షూటింగ్‌లో ఎక్కువగా మాట్లాడరు. రాజకీయ పనులు పక్కనపెట్టి వస్తారు కాబట్టి నేను కూడా ఆయనతో మాట్లాడాలని ఇబ్బంది పెట్టకుండా నా పని నేను చేసుకున్నాను. సెట్‌లో మేము సినిమాకి సంబంధించిన విషయాలు మాత్రమే చర్చించుకున్నాం. పవర్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం మంచి అనుభవం చాలా సంతోషంగా ఉంది. తప్పకుండా 'ఓజీ' చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అందరిలో ఆమె పాత్రపై క్యూరియాసిటీ పెరిగిపోయింది.

# టై బ్రేకర్‌లో జైపూర్ గెలుపు



ప్రో కబడ్డీ సీజన్-12 ఉత్కంఠభరితంగా సాగుతోంది. సవారు మాన్‌సింగ్ స్టేడియంలో మంగళవారం జరిగిన పోటీల్లో తెలుగు టైటాన్స్ ఒక్క పాయింట్ తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తుచేయగా.. మరో మ్యాచ్ జైపూర్ పింక్‌ప్యాంథర్స్, యు ముంబ జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో జైపూర్ జట్టు టై బ్రేకర్‌లో గెలిచింది. నిర్ణీత రెండు అర్ధభాగాల సమయం ముగిసేసరికి ఇరుజట్లు 38-38పాయింట్లతో సమంగా నిలిచాయి. టై బ్రేకర్‌లో జైపూర్ జట్టు 6-4పాయింట్ల తేడాతో యు ముంబను చిత్తుచేసింది. జైపూర్ రైడర్ నితిన్ ధన్‌ఖడ్(14పాయింట్లు)కి తోడు రేజా(4), డిఫెండర్ ఆశీశ్ కుమార్(3) రాణించారు. ఇక యు ముంబ జట్టులో సందీప్ కుమార్(14) రైడ్స్‌లో రాణించినా.. కెప్టెన్ సునీల్ కుమార్(1) నిరాశపరిచాడు. ఇక తెలుగు టైటాన్స్ జట్టు కెప్టెన్ విజయ్ మాలిక్(7), భరత్(9) రైడ్స్‌లో రాణించగా.. ట్యాకిల్స్‌లో శుభమ్ షిండే(4) మెరిసాడు. ఈ గెలుపుతో టైటాన్స్ 10 మ్యాచ్‌లు ముగిసేసరికి 5విజయాలు, 5ఓటములతో సహా 10పాయింట్లతో 4వ స్థానానికి ఎగబాకింది.

# సమిష్టిగా చెలరేగిన బౌలర్లు




ఆస్ట్రేలియా-'ఎ'తో మంగళవారం నుంచి ప్రారంభమైన రెండో అనధికారిక టెస్టులో ఇండియా-ఎ బౌలర్లు సమిష్టిగా చెలరేగారు. ఈ టెస్టులో టాస్ గెలిచిన ఆతిథ్య భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. కెప్టెన్ నమ్మకాన్ని భారత బౌలర్లు నిలబెట్టారు. దీంతో తొలిరోజు ఆట నిలిచే సమయానికి ఆస్ట్రేలియా-ఎ జట్టు 9వికెట్లు నష్టపోయి 350 పరుగులు చేసింది. తొలిరోజు 42 ఓవర్ల ఆట ముగిసే సరికి ఆసీస్ రెండు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. సామ్ కొన్‌స్టాస్ (49) ఫర్వాలేదనిపించగా.. కాంప్‌బెల్ కెల్లావే (9) నిరాశపరిచాడు. కెప్టెన్ మెక్‌స్వీనీ అర్ధ శతకం (50), ఓలీవర్ పీక్ 25 పరుగులతో క్రీజులో నిలిచారు. ఓపెనర్ కాంప్‌బెల్ కెల్లావేను తొమ్మిది పరుగులకే పరిమితం చేశాడు. ప్రసిద్ బౌలింగ్‌లో షాట్ ఆడేందుకు ప్రయత్నించిన కెల్లావే సాయి సుదర్శన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అయితే, మరో ఓపెనర్, తొలి టెస్టులో సెంచరీ బాదిన సామ్ కొన్‌స్టాస్ మాత్రం క్రీజులో పాతుకుపోయే ప్రయత్నం చేశాడు. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీతో కలిసి స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో ఇద్దరూ హాఫ్ సెంచరీలకు చేరువైన వేళ.. ఈ జంటను విడదీయడానికి భారత బౌలర్లు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో భోజన విరామ సమయం తర్వాత సిరాజ్ ఈ ప్రయత్నంలో సఫలమయ్యాడు. అర్ధ శతకానికి ఒక పరుగు దూరంలో ఉన్నవేళ కొన్‌స్టాస్‌ను అవుట్ చేశాడు. సిరాజ్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ క్యాచ్‌గా కొన్‌స్టాస్ వెనుదిరిగాడు. మొత్తంగా 91 బంతులు ఎదుర్కొన్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్ ఏడు ఫోర్ల సాయంతో 49 పరుగులు చేశాడు. భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి వైదొలగడంతో అతడి స్థానంలో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ సారథిగా బాధ్యతలు చేపట్టాడు. వెస్టిండీస్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ నేపథ్యంలో టీమిండియా సీనియర్లు కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఆసీస్-'ఎ'తో మ్యాచ్‌లో బరిలోకి దిగారు. ఇండియా-ఎ బౌలర్లు మానవ్ సుతార్‌కు ఐదు, గుర్నూర్ బార్‌కు రెండు, సిరాజ్, ప్రసిధ్ కృష్ణకు ఒక్కో వికెట్ దక్కాయి.

# పాక్ ప్లేయర్లది మళ్లీ అదే తీరు..



**ఈసారి మహిళా క్రికెట్‌లో!**

పాకిస్థాన్ క్రికెటర్లను 'ఆరు' హావభావం వదలట్లేదు. ఆసియా కప్ (Asia Cup 2025) సూపర్ -4లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హారిస్ రవూఫ్ '6-0' అని చూపించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. భారత యుద్ధ విమానాలను కూల్చేశామంటూ పాక్ పలికిన ప్రగల్భాలకు అనుకూలంగా రవూఫ్ చేసిన చేష్టలు పలు విమర్శలకు దారితీసింది. ఇప్పుడు అతడి బాటలో మరో క్రికెటర్ వచ్చారు. అయితే, ఈసారి పాకిస్థాన్ మహిళా జట్టు బౌలర్ కావడం గమనార్హం. ఆమె మాత్రం 'ఆరు' వికెట్ల ప్రదర్శన చేసినందుకు సంకేతంగా చూపించినా.. సోషల్ మీడియాలో మాత్రం కామెంట్లు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇంతకీ ఆ ఉమెన్ క్రికెటర్ ఎవరు? ఏం సాధించిందో చూద్దాం. పాకిస్థాన్‌కు చెందిన నష్రా సంధు గత సోమవారం దక్షిణాఫ్రికాతో వన్డే మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో ఆమె ఆరు వికెట్ల ప్రదర్శన చేసింది. అందుకు సింబాలిక్‌గా '6' అని రెండు చేతులతో చూపించింది. ఆమె ముందు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా ఉంది. వన్డేల్లో వంద వికెట్ల మైలురాయిని చేరుకుంది. రెచ్చగొట్టేలా ఆమె ప్రవర్తించలేదని కొందరు కామెంట్ చేయగా.. ఇలాంటి సమయంలో చూపించాల్సిన అవసరం ఏంటనేది మరికొందరి ప్రశ్న. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను పాక్ కోల్పోవడం గమనార్హం. మూడు మ్యాచులు ఆడిన సంధు.. కేవలం ఆరు వికెట్లే తీసింది. అదీనూ సిరీస్‌లో నామమాత్రమైన ఆఖరి మ్యాచ్‌లో పడగొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 115 పరుగులకే కుప్పకూలింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాక్ నాలుగు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com